


ప్రతి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

బుధవారం 28 జనవరి 2026 - పేజీలు 10




# గురుకులం అధ్వాన్నం

- పారిశుద్ధ్యలోపం... మరుగుదొడ్లు దుర్గంధం
- ఇలాగేనా పేద విద్యార్థుల సంక్షేమం?
- ఎం.ఆర్.పి.ఎస్ నాయకుల తనిఖీలో..
- బాలుర గురుకుల పాఠశాలలో దయనీయమైన పరిస్థితి.
- ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం రక్తం చేస్తున్న నాయకులు
- సిబ్బందిని, వసతులు కల్పించాలని కూటమి ప్రభుత్వానికి విన్నపం



సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : మరుగుదొడ్లలో నిలిచిపోయిన వ్యర్థాలు, నీరు పోకపోవడంతో తరగతి గదులకు ఆనుకొని ఆరుబయటే మల విసర్జన చేస్తున్న విద్యార్థులు, దుర్గంధంతోనే పాఠాలు వినాల్సిన, అన్నం తినాల్సిన దుస్థితి. ఈ దయనీయమైన, అధ్వాన్నమైన, దుర్గంధ భరితమైన పరిస్థితి రామకృష్ణాపురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలది. ఎమ్మార్పీఎస్ నాయకులు ఆకస్మిక తనిఖీలలో బయటపడిన షాకింగ్ విషయాలివి. నిధుల,సిబ్బంది కొరతతో పాటు ప్రిన్సిపల్ నిర్లక్ష్య వైఖరి దీని కారణమని నాయకులు ఆరోపిస్తున్నారు.

02



మా-ఎపి పేరుతో చేస్తున్న మోసాలపై

# చట్టరీత్యా చర్యలు

**మా-ఎపి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా**

**తెనాలి, మేజర్ న్యూస్:** మా- ఎపి పేరుతో సినిమాల్లో ఛాన్సులు ఇప్పిస్తామంటూ ఆడిషన్లు పెడుతూ వివిధ మోసాలు చేస్తున వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మా-ఏపీ వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా హెచ్చరిశీచారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మా-ఏపీ సభ్యులు ఆయా మోసాపూరిత ప్రకటనల సమాచారాన్ని తెనాలిలోని ప్రధాన కార్యాలయానికి తెలియజేయవలసిందిగా ఆయన కోరారు. రూరల్ మండలం పెదరావూరు ఫిలిం స్టూడియోస్‌లో మంగళవారశీ జరిగిన మా - ఏపి కార్యవర్గ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ మా- ఎపి సంస్థ ఎన్నడూ ఆడిషన్లు పెట్టదని స్పష్టశీ చేశారు. ప్రస్తుతం సినిమాల్లో ఛాన్సులు ఇస్తామశీటూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆడిషన్లు నిర్వహిస్తున్న వారికి మా ఏపీకి ఎలాంటి

2 లో

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న ముగ్గురికి

# షోకాజ్ నోటీసులు



- తిరుమల కుంటే మరి కొంతమంది ఉద్యోగులపై వేటు తప్పదు
- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరిక

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** కేటాయించిన విధుల పట్ల అంకితభావం, సమగ్ర అవగాహన కల్గి ఉండాలని, నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. మంగళవారం పాత గుంటూరు, యాదవ బజార్, బాలాజీ

మిగతా 2లో

31 నుంచి విజ్ఞాన్స్ వర్శిటీలో

పోస్టర్లు ఆవిష్కరణ

రాష్ట్రస్థాయిలో చిన్నారులకు మెగా పోటీలు

# బాల మహోత్సవ్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమం "విజ్ఞాన్ బాల మహోత్సవ్2కే26" ను జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు మూడు

మిగతా 2లో

పెదకూరపాడులో గల్లీకో

# బెల్టు దుకాణం

- సిండికేట్ పేరుతో వైన్ షాపుల అరాచకాలు
- ప్రభుత్వం 10 రూపాయలు పెంచితే బెల్టు షాపులు రూ.50 పెంచింది
- తాగుబోతులను మందుబాబులను గుల్ల చేస్తున్న సిండికేట్



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** ప్రభుత్వం టెండర్ల ద్వారా వైన్ షాపుల నిర్వహణ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టింది.గల్లీకో బెల్ట్ షాప్ నిర్వహిస్తూ,విచ్చలవిడిగా ధరలు పెంచి మందుబాబుల జేబుకు చిల్లి కొడుతున్నారని పలు ప్రజా సంఘాల ఆరోపించాయి. మండలానికి ఐదు వైన్ షాపులుంటే ప్రతి గ్రామంలో గల్లీకో గొలుసు దుకాణాలు,బెల్ట్ షాపులు వెలిసాయన్నారు. మంచినీళ్లు దొరకని గ్రామాలు కోకోల్లలుగా ఉన్నాయని,

> "ప్రభుత్వం క్వాటర్కు రూ.పది పెంచితే, సిండికేట్ పేరుతో మరో రూ.20 నుంచి 30 పెంచి షాపు యాజమాన్యాలు మందు బాబుల నుంచి దోచుకుంటున్నారన్నారు. ఒక కోటర్ ధర 200 ఉండగా 260 రూపాయల వరకు బెల్ట్ షాపులో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు."

మిగతా 2లో

# గురుకులం.. అధ్వాన్నం..!





మొదటి పేజీ తరువాయి

**పారిశుధ్యం అద్వాన్నం**

ఉసురుపాటి బ్రహ్మయ్య నేతృత్వంలోని ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల జార్జి మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం గురుకుల బాలుర పాఠశాలను వారి బృందం సందర్శించింది.విద్యార్థులను అసభ్యకర పదజాలంతో దూషిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు నాయకుల దృష్టికి తీసుకురాగా నేరుగా పరిశీలనకు వెళ్లామని నాయకులు తెలిపారు. దీనిపై వివరణ కోరేందుకు ఫోన్ చేసినా ఆయన స్పందించలేదని, ఇక్కడ పరిస్థితిని తెలుసుకోనందుకే పాఠశాల సందర్శించామన్నారు. పాఠశాలలోని డైనింగ్ హాల్, బాత్రూమ్స్, బెడ్స్ ఉన్న గదులను పరిశీలించగా ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల నిర్వహణ దారుణంగా ఉందన్నారు. పిల్లలు మలవిసర్జన అక్కడే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. పిల్లల చేత కూడా పనులు చేస్తున్నారని తెలిసిందన్నారు.

**సిబ్బంది కొరత**

అద్వాన్నపు పారిశుధ్యం పై ప్రిన్సిపాల్ ను ప్రశ్నించగా, పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బంది కొరత, పనిచేసే వారు లేరంటూ సాకులు చెబుతున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు వివరించారు. జిల్లా అధికారులు, కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి రామకృష్ణాపురం గురుకుల పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలి" అని ఎం.ఆర్.పి.ఎస్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ, పల్నాడు జిల్లా అధ్యక్షులు గుండాల నగేష్ మాదిగ,ముప్పాళ్ళ మండల అధ్యక్షులు పెనములూరి నాగేంద్ర బాబు, నరసరావుపేట మండల అధ్యక్షులు వేశపోగు తిమోతి మాదిగ, నాదెండ్ల మండల అధ్యక్షులు కోట ప్రభుదాస్ మాదిగ, గద్దల ఏసుదాస్, చిలక జక్రయ్య, కందుల లాభాను, చింతపల్లి నాగరాజు, చింతపల్లి శ్రీనివాస్, చింతపల్లి బాబు, కందుల శ్రీకాంత్ తదితర ఎం.ఆర్.పి.ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెదకూరపాడులో గల్లీకో బెల్టు దుకాణం

మొదటి పేజీ తరువాయి

మద్యం దొరకని గ్రామాలు ఒకటి లేదని నిపుణులు తెలిపారు. రిపబ్లిక్ డే రోజు మద్యం ఏరులై పారిందన్నారు. అధికార యంత్రాంగం నెలవారి మామూళ్లకు అలవాటు పడి సిండికేట్ చెప్పిందే ఆట, బెల్టు షాపులు ఆడిందే పాటగా పెదకూరపాడు మండలంలో నెలకొంది అన్నారు. ఉన్నత అధికారులు పర్యవేక్షణ జరిపి విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి, బెల్టు షాపులను అరికట్టి, అధిక ధరలను అరికట్టి, మందుబాబుల జేబుకు చిల్లి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ప్రజాసంఘాలు కోరారు.



## ఈనెల 30న జరగబోవు ర్యాలీను

# జయప్రదం చేయాలి

– నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదరులు తరలి రండి..

– పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అంబటి. మురళీకృష్ణ



**పొన్నూరు,మేజర్ న్యూస్:** ఈ నెల 30 వ తారీకు గుంటూరు లో వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో జరగబోవు అంజుమన్ సంస్థ/వక్స్ బోర్డుకు సంబంధించిన ర్యాలీను పొన్నూరు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదరులు భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలనీ పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పిలుపునిచ్చారు.జి ల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించాల్సిందిగా కోరారు.అంబటి. మురళి మాట్లాడుతూ అంజుమన్ సంస్థ/వక్స్ బోర్డుకు చెందిన 72ఎకరాల భూమిని, కూటమి ప్రభుత్వం భూ సేకరణ కింద నోటీసు ఇచ్చి హస్తగతం చేసుకొని, పారిశ్రామిక వాడ నిర్మాణం పేరుతో ప్రైవేటు వ్యక్తులకు కేటాయించాలని చూస్తున్న, మైనార్టీ సోదరుల ఆస్తులకు,హక్కులను కాపాడే క్రమంలో మైనారిటీ, ముస్లిం సోదరుల ఆస్తుల, హక్కుల పరిరక్షణ కోసం ఎంతవరకు అయినా వెళతామని అన్నారు.పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని ఖండించక పోవడంపట్ల ముస్లిం సోదరులకు చేస్తున్న అన్యాయం పట్ల మరొకటి కాదని అన్నారు. ఇటీవల కాకాని శివాలయంలో కొందరు వ్యక్తులు మాంసాహార భోజనాలు చేసి గుడి పవిత్రతకు భంగం కలిగించినా, దీనిలో కొందరు దేవాలయ ఉద్యోగులు కూడా పాల్గొనిన్న ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టనందుకు పొన్నూరు వైసీపీ సమన్వయకర్త అంబటి మురళీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.గతంలో శివాలయం వద్ద సంఘటన పట్ల అభూత కల్పనలు సృష్టించి రాద్ధాంతం చేసిన స్థానిక శాసన సభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర ఈ విషయంపై ఇంత వరకూ స్పందించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.

## హత్యాయత్నం కేసులో రౌడీషీటర్‌కు జైలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** హత్యాయత్నం కేసులో రౌడీషీటర్‌కు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి మంగళవారం తీర్పు వెలువరించారు. త్రీ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ ఇస్లాంపేటకు చెందిన షేక్ కాలేషా 2021 నవంబర్22వ తేదీన చెంచుపేటలో కూరగాయలు కొనుగో లు చేసి వెళు తుండగా ఓవర్‌బ్రిడ్జి సమీపంలో రౌడీషటర్ తలవరస విజయబాబు అలియాస్ అప్పు, సూర్య, దిలీప్ బైక్‌ను అడ్డగించారు. అన్ను కాలేషాపై కత్తితో దాడి చేయగా సూర్య బీరు సీసాలతో దాడి చేశాడు. కేసును అప్పటి త్రీ టౌన్ సీఐ యు శ్రీనివాసులు దర్యాప్తు చేశారు. కేసు మంగళవారం విచారణకు రావడంతో సాక్షాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి ఎం శ్రీధర్ ప్రధాన నిందితుడు అప్పుకు 15 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ సాంబశివరావు వాదనలు వినిపించారు.

## మా-ఎపి పేరుతో చేస్తున్న మోసాలపై చట్టరీత్యా చర్యలు

మొదటి పేజీ తరువాయి

సంబంధంలేదని ఆయన పేర్కొన్నారు. మా- ఎపి కు తెనాలి మినహా వేరెక్కడా బ్రాంచ్ లు లేవని దిలీప్ రాజా వివరణ ఇచ్చారు. మా- ఏపి సంస్థ రిజిస్ట్రేషన్ తమకు మాత్రమే ఉందనే వాస్తవాన్ని ప్రజలు గమనించాల్సిందిగా ఆయన మనవి చేశారు. 2018 ఫిబ్రవరి 14 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ హెచ్ 196 నంబరుతో మూవీ ఆర్టిస్టుల అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ 24 విభా గాల యూనియన్ కు అధికారకంగా రిజిస్ట్రేషన్ చేసి ఉత్తరవులు జారీ చేసిందన్నారు. నాటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు స్వయంగ మా- ఏపి లోగోను ఆవిష్కరించారని దిలీప్ రాజా చెప్పారు.గతంలో తెనాలి లోనే కొందరు మా- ఏపి పేరుతో ఆడిషన్లు పెట్టబోగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రద్దయ్యాయని ఆయన తెలిపారు. రాష్ట్ర డిజిపి కు జరుగుతున్న మోసాల పై సమగ్ర సమాచరంతో ఫిర్యాదు చేస్తానని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు, నరేష్ దోనే, నటులు మిలటరీ ప్రసాద్, కారుమూరు శివరామిరెడ్డి పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న ముగ్గురికి

# షోకాజ్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

నగర్, ఎల్బీ నగర్ ల్లో క్షేత్ర స్థాయి పర్యటనలో విధుల్లో నిర్లక్ష్యంపై ఏఈ(ఇంచార్జి) అప్పలనాయుడు, ఆర్ఐ ఫయాజ్, కళ్యాణ మండపాల కేర్ టేకర్ వీర్రాజులకు షోకాజ్ నోటీసులు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్రాగునీటి పైప్ లైన్, డ్రైనేజి లైన్లు సమాంతరంగా ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పాత గుంటూరులో జరుగుతున్న యూజీడి పైప్ లైన్ పనులను పరిశీలించి, త్రాగునీటి పైప్ లైన్ ఇతర వివరాలను స్థానిక ఏఈ చెప్పలేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సదరు వివరాలను తనకు అందించాలని డిఈఈని ఆదేశించారు. నగరంలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి సమబందించి ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా సమగ్ర అవగాహనకల్గి ఉండాలన్నారు. యాదవుల బజార్ లోని జిఎంసికి చెందిన కళ్యాణ మండపం ఆదాయ, వ్యయ, ఇతర వివరాలపై అవగాహన లేని ఆర్ఐ కి, మండపం అద్దె లు నమోదు చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్న కేర్ టేకర్ కి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. అడ్మిన్ కార్యదర్శులు, ఆర్ఐలతో మాట్లాడుతూ నూరు శాతం పన్ను వసూళ్ళు జరిగేలా క్షేత్ర స్థాయి యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకోవాలన్నారు. అండర్, అన్ అసెస్మెంట్ లకు అడ్మిన్, ఆర్ఐలదే భాధ్యత అన్నారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పనులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజారోగ్య విభాగ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు తప్పనిసరిగా పిన్ పాయింట్ ప్రోగ్రాం ప్రకారం పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని, రోడ్లపై తిరిగే ఆవులను గోశాలకు తరలించా లని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే ప్రతి ఒక్క ఉద్యోగి సమగ్ర వివరాలు తెలుసుకొని ఉండాలని సూచించారు.పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ వై.అశోక్, డిఈఈ కళ్యాణ్ రావు, ఆర్ఓ సాదిక్ పాష, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 31 నుంచి విజ్ఞాన్స్ వర్సిటీలో బాల మహోత్సవ్

మొదటి పేజీ తరువాయి

రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ మంగళవారం తెలిపారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నిర్వహించనున్న ఈ బాల మహోత్సవ్‌కు సంబంధించిన పోస్టర్లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ, చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి సరైన వేదిక కల్పించడమే ఈ బాల మహోత్సవ్ ప్రధాన లక్ష్యమన్నారు.

**50కు పైగా ఈవెంట్లు క్రీడలు, కళలు, సాహిత్యం, సాంస్కృతిక పోటీలు**

జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించనున్న ఈ బాల మహోత్సవ్‌లో జూనియర్స్ విభాగం (అండర్14 : 5వ తరగతి నుంచి 7వ తరగతి వరకు), సీనియర్స్ విభాగం (అండర్17 : 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు) విద్యార్థుల కోసం మొత్తం 50కు పైగా పోటీ కార్యక్రమాలంటాయని తెలిపారు. క్రీడా పోటీలు : వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, చెస్, అథ్లెటిక్స్ (100 మీటర్లు, 800 మీటర్లు, 4 " 100 మీటర్లు రిలే, లాంగ్‌జంప్, షాట్‌పుట్) వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. నృత్య సంగీత విభాగం : క్లాసికల్ డాన్స్ సోలో, వెస్ట్రన్, ఫోక్ గ్రూప్, వెస్ట్రన్ డాన్స్ గ్రూప్, కర్ణాటిక్ వోకల్ సోలో, సింగింగ్ ఐడల్‌లిటిల్ చాంప్, గ్రూప్ సింగింగ్, మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంట్ సోలో పోటీలు ఉంటాయి. నాటక సాహిత్య విభాగం : స్కిట్, మైమ్, ఎలక్యూషన్ (తెలుగు, ఇంగ్లీష్), ఎస్సే రైటింగ్, లెటర్ రైటింగ్, స్టోరీ టెల్లింగ్, స్పెల్‌బీ వంటి పోటీలు నిర్వహిస్తారు. సృజనాత్మక కళలపై పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలోని మార్పులపై జరిగే సెమినార్స్‌ను జయప్రదం చేయండి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జనవరి నెల 30,31, ఫిబ్రవరి 1న గుంటూరులోని టి.టి.డి కళ్యాణ మండపంలో జరిగే ఎ.ఐ.కె.యస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా జనవరి 29 నుండి జరిగే వ్యవసాయ ఎగ్జిబిషన్, వివిధ అంశాలపై సెమినార్స్, సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్.ఎల్.సి కె.యస్ లక్ష్మణరావు కోరారు. మంగళవారం బ్రాడిపేటలోని రైతు సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఇప్పటి వ్యవసాయ రంగం పరిస్థితిని మనం గమనిస్తూనే ఉన్నాం. ప్రధానంగా ఏ పంటకు గిట్టుబాటు ధర లేని పరిస్థితి ఉన్నది. ఇంకా అనేక రకాల సమస్యలు ముందుకు వస్తున్నాయి. ఈ సమస్యలపై జాతీయ కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లోపల నాలుగు రోజులు పాటు 14 అంశాలపై సెమినార్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, బయట ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎ.పి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరులో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశాలలో ప్రధానంగా వ్యవసాయ రంగ సమస్యలపై చర్చిండం జరుగుతుందన్నారు. రైతాంగానికి మద్దతు ధరి ఇస్తేనే వ్యవసాయం నిలబడుతుందని స్వామినాధన్ కమిషన్ చెప్పిందన్నారు. నాడు యు.పి.ఎ, ఎన్.డి.ఎ పక్షాలు అంగీకరించాయి. కాని దశాబ్ధాలు గడుస్తున్నా మద్దతు ధర ప్రస్తావన ఏ ప్రభుత్వం చేయడం లేదు. దీని మీద ఈ సమావేశాలలో ప్రధాన చర్చ వుంటుదన్నారు. ఆదే విధంగా నేడు అమెరికా విధిస్తున్న సుంకాలపై, వారి వ్యవసాయ ఉత్పత్తులను ఎటువంటి పన్నులు లేకుండా కొనగోలు చేయాలని మన ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తుంది. ఇది కాని అమలు జరిగితే మన దేశంలో వ్యవసాయం పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఉంటుందన్నారు. ఇప్పటికే సుంకాల వల్ల రాష్ట్రంలోని అక్వా పరిశ్రమ దెబ్బతిన్నది. ఈ సుంకాలపై కూడా చర్చించడం జరుగుతుందన్నారు. నాడు రైతాంగం చేసిన పోరాటం ఫలితంగా వెనక్కి తీసుకున్న చట్టాలను మళ్ళీ మరో రూపంలో చట్టబద్దత చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుంది. వ్యవసాయ మార్కెట్లు నిర్వీర్యం కాబోతున్నా యని, విధ్యుత్ రంగం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెలుతుందని, రైతుల చేతుల్లో వుండే విత్తనం చట్టం కార్పోరేట్ సంస్థల చేతుల్లోకి వెలుతుందన్నారు. రాష్ట్రాల ఆధీనంలో వున్న సహాకార రంగాన్ని కేంద్రం తన చేతుల్లోకి తీసుకుని సహాకార రంగాన్ని చిన్నాభిన్నం చేయాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ క్రమంలో నాలుగు రోజుల పాటు జరిగే సెమినార్స్‌లో జయప్రదం చేయాలని కోరారు. మొదటి రోజు సాయంత్రం 4గంటలకు ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ శ్రీమతి ఆర్.శారదా జయలక్ష్మీ దేవి, ఎఐకెయస్ ఆలిండియా ప్రధాన కార్యదర్శి విజూకృష్ణన్, మాజీ ఎమ్.ఎల్.సి కె.యస్.లక్ష్మణరావు, రిటైర్డ్ ప్రొఫెసర్స్ ఎన్.వేణుగోపాలరావు, ఆర్.వీర రాఘవయ్య ప్రారంభిస్తార న్నారు. వికసిత్ భారత్ 2047 అనే అంశంపై ప్రసంగిస్తారన్నారు. రెండవ రోజు అమెరికా సుంకాలు – భారత వ్యవసాయంపై ప్రభావం –ఎన్.డి.ఎ ప్రభుత్వ వైఖరి అనే అశంపై జరిగే సెమినార్‌లో ఎఐకెయస్ ఆలిండియా అధ్యక్షులు డాక్టర్ఆశోక్ ధావలే, మాజీ మంత్రి, ఎస్.కె.ఎమ్ రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రిశ్వరరావులు, అంతర్జాతీయ మహిళా రైతుల సంవత్సరం 2026 అనే అశంపై రైతు కూలీ సంఘం అఖిల భారత అధ్యక్షురాలు సింహాద్రి ఝూన్సీ, కేరళ వామపక్ష ప్రభుత్వ వ్యవసాయ విధానాలు అనే అశంపై ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్, ఇతర రాష్ట్ర నాయకులు ప్రసంగిస్తారన్నారు. మూడవ రోజు 2025 ఉపాధి హామీ చట్టం– పర్యవసానాలు, పంటల భీమా అమలు – ప్రభుత్వాలు, విత్తన బిల్లు 2025 – ఎవరి కోసం, డాక్టర్ ఎమ్.ఎస్.స్వామినాధన్ సిఫారసులు –అమలు ప్రాధాన్యత రాష్ట్రంలో కౌలు చట్టం ప్రాధాన్యత అనే అంశాలపై లోక్‌సభ సభ్యులు అమ్రారామ్, చుండూరు రంగారావు, బి.శరత్ కుమార్, డాక్టర్ కొల్లా రాజమోహన్ ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. నాల్గవ రోజు కార్పోరేట్ వ్యవసాయం – రైతాంగంపై ప్రభావం, విద్యుత్ బిల్లు 2025 పర్యవసానాలు, కేంద్ర బహుళ సహకార చట్టం – రైతాంగంపై ప్రభావం, వెనకబడిన ప్రాంతాలు అభివృద్ధి – సాగునీటి ప్రాజెక్టుల ఆవశ్యకత అనే అంశాలపై ఎ.ఐ.కె.యస్ ఆలిండియా ఆర్థిక కార్యదర్శి కృష్ణప్రసాద్, సహాయ కార్యదర్శి టి.సాగర్, రాష్ట్ర నాయకులు వై.కేశవరావు, డి.హరినాథ్ తదితరలు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. నాలుగు రోజులుపాటు దాదాపు 14 అంశాలపై సెమినార్స్‌తో పాటు రాత్రి 9 గంటల వరకు వేమన, అంబేత్కర్ జీవిత చరిత్రలు, యాది రైతు, రైతే రాజు నాటికలు, వివిధ కళాశాలలు, స్కూల్స్ నుండి కళా ప్రదర్శనలు, ప్రజానాట్యమండలి వారిచే పాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభ సభకి ప్రజా వాగ్గేయ కారులు గోరెటి వెంకన్న హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమాలను ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రజలు, రైతులు, విద్యార్థులు, నగర ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిరైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు ప్రొఫెసర్ వేణుగోపాలరావు, నాయకులు పి.రామారావు, ఎమ్.ఎ.చిష్టీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న టీడీపీ పల్నాడు జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**– ప్రజలు వేలాదిగా తరలివచ్చి ప్రమాణస్వీకారం విజయవంతం చేయండి – పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జానీ సైదా**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఈనెల 29న పల్నాడు జిల్లా కేంద్రమైన నరస రావుపేటలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ అతిరథ మహారథులు నడమ అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా మంగళవారం మీడియా సమావేశం లో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నరసరావుపేట స్థానిక ఎస్ ఎస్ ఎన్ కళాశాల ప్రాంగణంలో మధ్యాహ్నం మూడు గంటలకు జరగనున్న ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి జిల్లా పరిధిలోని ప్రజా ప్రతినిధు లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, అభిమాను లు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముందుగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, టిడిపి శ్రేణులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే చదల వాడ అరవింద్ బాబు క్యాంపు కార్యాలయం నుంచి ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ర్యాలీ అనంతరం భారీ వేదికపై జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం జరుగుతుందని వివరించారు. కావున ప్రతి ఒక్కరూ ఈ ప్రమాణస్వీకారంలో పాల్గొని, సభ్యులను ఆశీర్వదించాలని కోరారు.

### ధూప దీప నైవేద్యం కొరకు నిధులు

## మంజూరు అభినందనీయం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి ఆదాయం లేని దేవస్థానాల్లో పూజలు నిర్వహిస్తున్న పూజారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న దూప, దీప, నైవేద్యం పథకం కింద పొన్నూరు నియోజకవర్గం, పెదకాకాని మండలం, తక్కెళ్లపాడు గ్రామంలో ఉన్న అద్దం కమ్మ పోతురాజు సీతలాంబా దేవస్థానం ఆచార్యులకు నెలకు రూ.10,000/- ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారికి దేవస్థానం ఆచార్యులు శ్రీ జీవన్ కుమార్ గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న దేవాలయాల్లో సేవలందిస్తున్న పూజారులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, తమ సమస్యను గుర్తించి పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మాచవరపు మల్లికార్జునరావు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆలపాటి సంపత్ సొసైటీ అధ్యక్షులు లింగయ్య నందిపాటి ప్రసాద్ లు పాల్గొన్నారు.

### నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**– ప్రజల వద్ద నుండి స్వయంగా అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు**

**– ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే నేరుగా అర్జీలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు త్రాగునీరు, రహదారులు, పింఛ న్లు, నివాస సమస్యలు, విద్యుత్, రెవెన్యూ సంబం ధిత అంశాలపై వివరాలను తెలుసుకున్నారు. అర్జీలను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సంబంధిత శాఖల అధికారులను వెంటనే స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి సమస్య పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని, సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.



## 65 సంవత్సరాలు దాటిన వారికి ఇంటి వద్దనే రేషన్

**– జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో 65 సంవత్సరాలు దాటిన వృద్ధులతో పాటు దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ జరుగుతోందని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. గుంటూరు మండలం జొన్నలగడ్డలో మంగళవారం ఇంటి వద్ద రేషన్ పంపిణీ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు రేషన్ ను పంపిణీ చేశారు. ప్రతి నెల 26 నుండి 30వ తేదీ వరకు ఇంటింటికి రేషన్ పంపిణీ జరుగు తుందని చెప్పారు. వృద్ధులతో పాటు దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందేనని ఆయన చెప్పారు. ప్రతి నెల రేషన్ అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి

**– భర్తే గొంతునులిమి హత్యచేసినట్లు అనుమానం**



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణంలో మంగళవారం ఓ మహిళ హత్యకు గురైంది. భార్యపై అనుమానంతో భర్త గొంతు నులిమి చంపినట్లు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి స్థానిక రామలింగేశ్వరపేటలో నివాసం ఉండే బండ్ల సాయి వంట పనులకు వెళుతుండగా శిరీష బ్యూటీ పార్లర్ నిర్వహించేది. వీరికి ఇరువురు పిల్లలు ఉన్నారు. వీరు గతంలో హైదరాబాదులో నివాసం ఉండేవారు. భార్య ప్రవర్తన సరిలేదన్న కారణంగా తరచుగా గొడవలు పడుతుండేవారు. ఈ నేపథ్యంలో కొంతకాలం క్రితం కుటుంబం తెనాలికి మకాం మార్చారు. స్థానికంగా కూడా సాయి ఓ హోటల్ లో వంట మాస్టర్ గా పనిచేస్తున్నాడు. భార్య బ్యూటీ పార్లర్ లో విధులకు వెళ్ళేది. ఆమె ప్రవర్తన తెనాలి వచ్చిన మారలేదన్న కారణంగా ఇరువురు మధ్య గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఇరువురు మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో శిరీష్ గొంతు నులిమి చంపి పరారయ్యాడు. చుట్టుపక్కల వారి ఫిర్యాదుతో పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా వైద్యశాలకు తరలించారు. పట్టణ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది.

# శివాలయం పవిత్రతను కాపాడండి అపవిత్రం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోండి



**- పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ**

**పెదకాకాని మేజర్ న్యూస్:** దక్షిణ భారతదేశ కాశీగా పేరుగాంచి దశాబ్దాల చరిత్ర కలిగి ఎంతో పవిత్రమైన పెదకాకాని శివాలయం కొంతమంది చేష్టల వల్ల ఇటు హైందవ ధర్మానికి అటు ఆలయానికి అప్రతిష్ట చేకూరుతుందని పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడియాల మల్లికార్జున్రెడ్డి పేర్కొన్నారు ఆలయంలో ఇటీవల జరుగుతున్న వరుస సంఘటనలు భక్తుల మనోభావాలను తీవ్రంగా కలిసి వేస్తున్నాయని దీనిపై అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం ఎంతవరకు సబవని ఆయన ప్రశ్నించారు గతంలో సాక్షాత్తు స్వామివారి నగలే మాయమై తిరిగి ప్రత్యక్షమవడం ఒక తంతు అయితే సోమవారం పెద్దకాకాని శివాలయ ప్రాంగణంలో కొంతమంది మాంసాహారం భుజించడం ఆలయ అపవిత్రకు తకు దారితీసిందని అన్నారు ఆలయ భద్రత కోసం అపవిత్ర కార్యక్రమాలు అసాంఘిక కార్యకలాపాలు ఆలయంలో జరక్కుండా చూడటం కోసం సరిపడా భద్రతా సిబ్బంది నైట్ వాచ్మెన్ లు ఉండి కూడా ఆలయంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం ఎంతవరకు సబమని పేర్కొన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు తాడిబోయిన వేణు కుమార్ మాట్లాడుతూ ఆలయంలో జరిగే ప్రతి చిన్న విషయాన్ని రాజకీయం చేయాలని ఉద్దేశం తమరి కాదని అలాగని ఆలయాన్ని ఒక పార్టీకి అనుకూలంగా ఆలయ పవిత్రతకు వ్యతిరేకంగా అధికారులు ప్రవర్తిస్తే సహించేది లేదని అన్నారు గ్రామాల్లో రాజకీయాలకు పార్టీలకు అతీతంగా కొన్ని ఆధ్యాత్మిక వ్యవస్థలు ఉంటాయని వాటిని స్వతంత్రంగా అందరికీ ఆమోదయోగ్యంగా పరిపాలన జరగాల్సి ఉంటుందని దీని పూర్తి బాధ్యత ఆలయ అధికారులు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు కృష్ణ పశ్చిమ డెల్టా మాజీ అధ్యక్షులు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఉయ్యూరు సతీష్ రెడ్డిమాట్లాడుతూ సోమవారం రాత్రి శివాలయంలో మాంసాహారం భుజించడానికి సహకరించిన రాత్రిపూట విధుల్లో ఉన్న సిబ్బందిని వెంటనే తొలగించాలని వారిపై తీసుకునే చర్యలు మరొకరికి గుణపాఠంగా ఉంటాయని పేర్కొన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల ఉదయ శంకర్ మాట్లాడుతూ బారికేట్ల దగ్గర నిలబడే ఆలయ సిబ్బంది గేట్లకు తాళాలు వేసుకొని వారి ఇష్టం వచ్చిన వాళ్ళకి గేట్లు తీయడం ఇష్టం లేని వారు వస్తే మొహం చాటేయడం జరుగుతుందని తిరిగి వాళ్ళు వచ్చి తాళం తీసేదాకా గేట్లు తెరవకుండా భక్తులు భక్తులు వేచి ఉండాల్సి వస్తుందని ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు ఆలయానికి ఏ పార్టీ వారు వచ్చినా ఏ అధికారులు వచ్చినా అందరిని సమాన దృష్టితో చూడాలని అందరికీ దైవ దర్శనం అయ్యే విధంగా ఉండాలని తెలిపారు అనంతరం ఆలయ పవిత్రతను కాపాడవలసిందిగా జరిగిన సంఘటన కారకులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆలయ సిబ్బందికి మెమరాండం అందజేశారు ఈ కార్యక్రమంలో కుక్కల రాంప్రసాద్ భాను పెండం విజయబాబు రమేష్ జానీ ముందంగి రాంబాబు నంబూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ లే అవుట్‌లలో మౌలిక సదుపాయాలకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో హౌసింగ్ లే అవుట్ లలో నిర్మించిన ఇళ్ళలో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ కె మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలసి హౌసింగ్ లేఅవుట్ లలో పీఎంఎవై ఇళ్ల నిర్మాణాలపై హౌసింగ్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్ లో ప్రజలకు అవసరమైన మంచినీరు, విద్యుత్, రహదారులు తదితర మౌలిక సదుపాయాలు ప్రాధాన్యత క్రమంలో ఏర్పాటుకు సంబంధిత అధికారులు వెంటనే ప్రతిపాదనలు అందించాలన్నారు. హౌసింగ్ లే అవుట్ లలో గతంలో వివిధ మౌలిక సదుపాయాలు అభివృద్ధికి వినియోగించిన నిధుల వివరాలను అందించాలన్నారు. లే అవుట్ లు వారిగా లబ్ధిదారులకు కేటాయించినవి,, కేటాయించిన వాటిలో నిర్మాణాలు ప్రారంభించినవి, పూర్తి అయినవి,



కేటాయించకుండా ఖాళీగా ఉన్న ప్లాట్ ల వివరాలను మ్యాప్ లు తో సహా నివేదిక ఇవ్వాలని సూచించారు.. ఆప్షన్ 3 లో నిర్మించిన ఇళ్ళలో స్టేజ్, క్వాలిటీ డివియేషన్స్ ను కాంట్రాక్టర్లతో వెంటనే సరిచేసేలా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, తెనాలి సబ్ కలెక్టర్ ఇంచార్జి లక్ష్మీ కుమారి, హౌసింగ్ పీడీ ప్రసాదు, ఆర్డీవో శ్రీనివాసులు, తెనాలి కమిషనర్ జెఆర్ అప్పలనాయుడు, తహశీల్దార్లు సుభాని, వెంకటేశ్వర్లు, క్షమరాణి, నగరపాలక సంస్థ ఎస్ఈ సుందరరామిరెడ్డి , ఉపాసెల్ పిఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విధిగా ఈక్రాప్ నమోదు చేసుకోవాలి

**- వ్యవసాయ శాఖ ఏడిఏ ఎన్. మోహన్ రావు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మొక్కజొన్న, జొన్న, మినుము పంటలు సాగు చేస్తున్న రైతులు రాబోయే పది రోజుల లోపు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేసుకోవాలని గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. మోహన్ రావు సూచించారు. మంగళవారం గుంటూరు రూరల్ మండలంలోని చిన్న పలకలూరు, తోకవారిపాలెం గ్రామాల్లో గ్రామ వ్యవసాయ అధికారులచే నిర్వహించ బడుతున్న పంట నమోదు ప్రక్రియను సాగులో ఉన్న పంటలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ.డి.ఏ మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొక్కజొన్న, జొన్న పంటల దిగుబడులను విక్రయించాలంటే ఈక్రాప్ నమోదు తప్పనిసరి అని స్పష్టం చేశారు. మొక్కజొన్న పంటలో ప్రధానంగా వచ్చే కాండం తొలుచు పురుగు లక్షణాలు, నష్టాలు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కాండం తొలుచు పురుగు రెక్కల పురుగు పసుపు వర్ణంలో ఉండి, రెక్కల చివరి అంచుల్లో నల్లని మచ్చలు ఉంటాయని, లద్దెపురుగు మాసిన తెలుపు రంగులో ఉండి, ఊదాగోధుమ రంగు కలిసిన తలను కలిగి ఉంటుందని వివరించారు.పురుగు నివారణకు ఆజాడిరాక్టిన్ 1500 పీపీఎం లీటరుకు, లేదా 5% వేప గింజల కషాయం పిచికారీ చేయాలని, పురుగు ఉధృతి




ఎక్కువగా ఉన్నప్పుడు క్లోరంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. 35 రోజుల పంట దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 4 కిలోల చొప్పున మొక్క మొవ్వలో వేయాలని, నీటితడి ఉన్న సమయంలో గుళికలు వేస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. అదేవిధంగా మిరప పంటలో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలపై కూడా రైతులకు వివరించారు.మండలంలోని వ్యవసాయ శాఖ సిబ్బంది పంట నమోదు ప్రక్రియపై రైతుల్లో అవగాహన పెంచి మండలంలో వందకు వంద శాతం ఈక్రాప్ నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిషోర్, వి.ఏ.ఏ. ఆనంద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా తగు మోతాదులో వినియోగించాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :** పంటలకు అధిక మోతాదులో యూరియా వినియోగించరాదని వ్యవసాయాధికారుల సూచనల మేరకు తగు మోతాదులో వాడాలని ఇంచార్జ్ ఏడిఎ ఆర్ విజయబాబు సూచించారు. మండల పరిధిలోని మల్లెపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ జొన్న పంటలో మొవ్వ పురుగు నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దాని నివారణకు వినియోగించాల్సిన మందులను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాధికారి సుధీర్ బాబు, ఏఈవో మురళి, విఏఏ జీవమణి, రైతులు పాల్గొన్నారు.



## తడి పొడి చెత్త వేర్వేరుగా సేకరించండి

**ప్రజారోగ్యశాఖ అధికారి ఏసుబాబు**

**తెనాలి, మేజర్ న్యూస్:** మున్సిపల్ ప్రజా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసు బాబు పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం పర్యటించారు. చినరావూరుతోట, రామలింగేశ్వరపేట, గురవయ్య కాలనీ, రైస్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో కాలువలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాల్వల్లో పూడిక ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. 11వ వార్డులో జరుగుతున్న చెత్త సేకరణ పరిశీలించి, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కార్మికులకు సూచించారు. పూలే కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి డ్రైన్ ను శుభ్రం చేయించారు. రామలింగేశ్వరపేట, చినరావూరు ప్రాంతాల్లో జరుగుతున్న హోం కంపోస్ట్ పరిశీలించి నగర దీపికలకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు వీధులను శుభ్రం చేయించాలని, ఇండ్ల నుండి సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు కంపోస్టుకు తరలించాలని సిబ్బందిని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. సచివాలయ శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలు, నగర దీపికలు పాల్గొన్నారు.



## ఇరికేపల్లి రోడ్డు నిర్మించరూ..

**పూర్తిగా దెబ్బతిని గుంతలమయమైన రోడ్డు**

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని ఇరికేపల్లి రోడ్డు నిర్మించాలని ఆ గ్రామ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.నగర పంచాయతీ పరిధిలోని 18,19 వార్డులు ఇరికేపల్లి లో ఉంటాయని, అద్దంకి -నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారి తో లింక్ అయి సుమారు కిలోమీటరు దూరం ఉండే ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతిని వాహనదారులకు ఇబ్బంది గా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో నిర్మిస్తామని శంఖుస్థాపన చేసి కూడా రోడ్డు నిర్మాణం చేపట్టలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండేళ్లు అవుతుందని, ఇప్పటికీ రోడ్డు నిర్మాణం చేపట్టలేదని గ్రామస్థులు తెలిపారు.గుంతలమయమైన రోడ్డు వలన వాహనాలు దెబ్బతింటున్నాయని గ్రామస్థులు తెలిపారు.త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టి ఇరికేపల్లి ప్రజల కష్టాలు తీర్చాల్సిందిగా అధికారులు, ప్రజాప్రతినిధులను గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం




## - ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రజల శ్రేయస్సు కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు అండగా నిలబడటమే కూటమి ప్రభుత్వ ప్రధమ లక్ష్యమని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు పొన్నూరు నియోజకవర్గ పరిధిలో పెదకాకాని మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వారి వైద్య ఖర్చుల నిమిత్తం కూటమి ప్రభుత్వం అండగా నిలబడి మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం నిధి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు 15 మంది లబ్ధిదారులకు 9,60,000 778 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది చెక్కులు అందుకున్న లబ్ధిదారుల్లో పెదకాకాని గ్రామానికి చెందిన చిరుమామిళ్ల విజయబాబు 53,795/-, 2. సిరిబోయిన వెంకయ్య 92,273/-, పిల్లి అరుణ వెంకటేశ్వర్లు 62,599/- నంబూరు గ్రామానికి చెందిన ఆరుదల నాగ చైతన్య 45,795/-, మొహమ్మద్ మాసూద్ షరీఫ్ 93,317/-, కొల్లా వెంకటేశ్వరరావు 86,793/-, నంబూరు నంబూరు యేసమ్మ 32,100/-, జొన్నల నాగిరెడ్డి 32,100/- తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కావూరి చౌడేశ్వరరావు 23,795/-, బొడ్డపాటి వెంకాయమ్మ 67,525/-, దారావత్ సాయి నాయక్ 69,990/- ఉప్పలపాడు గ్రామానికి చెందిన ముప్పాళ్ల కమల 64,619/- కొప్పురావూరు గ్రామానికి చెందిన మిరియాల వాసవి 74,181/-, గుండేపల్లి మధుసూదనరావు1,06,570/- వెనిగండ్ల గ్రామానికి చెందిన బుల్లా మాణిక్యం గారికి 55,326/- లు ఉన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దొడ్డక శిరీష పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ గుంటూరు మిర్చి యార్డ్ మాజీ డైరెక్టర్ దర్శి వెంకటేశ్వరరావు కొప్పురావు గ్రామ ఉప సర్పంచ్ పూర్ణ ఉప్పలపాడు గ్రామ ఉపసర్పంచ్ బూసి బాబు తెలుగు యువత నాయకులు పాగోలు రాము తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ శివాజీ పెదకాకాని శివాలయం మాజీ చైర్మన్ దర్శి భాస్కరరావు తెలుగుదేశం పార్టీ పాతూరు సీనియర్ నాయకులు పుప్పాల సత్యనారాయణ మలినేని నరసింహారావు పంచాయతీ వార్డు మెంబర్ ఆలపాటి ఉమామహేశ్వరరావు తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాచవరపు మల్లికార్జునరావు తక్కెళ్ళపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆలపాటి సంపత్ సొసైటీ అధ్యక్షులు అయినంపూడి లింగయ్య నందిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నక్యాంటీన్లలో మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

## - నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. మంగళవారం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో లైట్లు, ఫ్యాన్ లు, త్రాగునీరు, పారిశుద్ధ్యంపై నోడల్ అధికారులు ఎప్పటి కప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ తెచ్చుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదనే ఫిర్యాదు రాకుడదన్నారు. క్యాంటీన్ లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ని అందరికీ కనిపించేలా ఉంచాలన్నారు.

# జీఎంసీలోని పలు భాగాలలో ఆకస్మిక తనిఖీలు

- ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరుకాకుంటే కఠిన చర్యలు
- మూవ్మెంట్ రిజిస్టర్ ని అధికారులందరూ పాటించాలి
- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరు కావాలని, మంగళవారం తమ తనిఖీల్లో విభాగంలో లేని ఉద్యోగులకు ఆఫ్ డే సెలవు మార్క్ చేయాలని, పునరావృతమయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. మంగళవారం జిఎంసి మెయిన్ ఆఫీస్ లోని రెవెన్యూ, పరిపాలన, రికార్డ్ రూమ్, కంప్యూటర్ సెక్షన్, ప్రజారోగ్య విభాగం, సర్వేయర్ సెక్షన్, ఉపా సెల్ తదితర విభాగాలను కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేసి, ఉద్యోగుల పనితీరు, ఫైల్స్ ఇతర అంశాలపై మేనేజర్ బాలాజీ బాషా, సూపరింటెండెంట్లకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు కూడా కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడం సరికాదని, మొదటిసారిగా వారికి ఆఫ్ డే సెలవు మార్క్ చేయాలన్నారు. ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరుకాకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, మూవ్మెంట్ రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ప్రతి ఉద్యోగి టేబుల్ పై విధులు, పేరుతో బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు. విభాగాల్లో చెత్త ఉండడానికి వీలు లేదని, వినియోగించని వస్తువులను తొలగించాలన్నారు. పాత బీరువాలు, ఇతర సామగ్రిని నిర్దేశిత విధానంలో డిస్పోజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని మేనేజర్ ని ఆదేశించారు. ప్రతి ఫైల్ ఆన్ లైన్ లోనే ఉండాలని, రికార్డ్ రూమ్ లోని ఫైల్స్ స్కాన్ చేయాలన్నారు. పరిపాలన విభాగం నుండి ప్రతి ఉద్యోగికి అందాల్సిన ఇంక్రిమెంట్, ఇతర ప్రయోజనాలు వారికి నిర్దేశిత గడువు మేరకు క్లియర్ చేయాలన్నారు. ఇక నుండి ఆఫీస్ లోని సెక్షన్స్ ని ఆకస్మికంగా తనిఖీలు చేస్తామని స్పష్టం చేశారు.



రైతులతో సమావేశం నిర్వహిస్తున్న డిసి ఛైర్మన్ భాస్కరరావు,ఎఇ ఆదినారాయణ

# తంగెడ మేజర్ చివరి భూములకు సాగునీరందిస్తాం

## డిసి ఛైర్మన్ పగడాల భాస్కరరావు

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** రైతులకు చివరి భూములకు నిరంతరాయంగా సాగునీరందించి వారిని ఆదుకుంటామని తంగెడ మేజర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ పగడాల భాస్కరరావు చివరి భూముల రైతులకు భరోసా ఇచ్చారు.పల్నాడు జిల్లా దాచేపల్లి లోని డిసి కార్యాలయంలో మంగళవారం రైతులతో సమావేశం నిర్వహించినట్లు తంగెడ మేజర్ 6 డిసి ఛైర్మన్ పగడాల భాస్కరరావు తెలిపారు.ప్రస్తుతం తంగెడ మేజర్ పరిధిలోని ఆయకట్టు కు అధికారులు వారబందీ ప్రకారం సాగునీరు విడుదల చేస్తున్నారని,వారబందీ వలన చివరి భూముల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని పలువురు రైతులు సమావేశంలో తన దృష్టికి తీసుకు వచ్చారని, స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పూలుకూరి కాంతారావు ల సహకారంతో అధికారులతో చర్చించి వారబందీ ప్రకారం నీటి విడుదల ను నిలుపదల చేయించి చివరి భూములకు నిరంతరం సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా భాస్కరరావు రైతులకు హామీ ఇచ్చారు.సాగునీరందక ఏ ఒక్క రైతు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని భాస్కరరావు రైతులకు తెలిపారు.ఈ సమావేశం లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నీటి సరఫరా విభాగం ఇన్చార్జి డిఇ పసుపులేటి ఆదినారాయణ,ఎఇ శ్రీనివాసరావు, తంగెడ, ముత్యాలంపాడు, దాచేపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ అవార్డు గ్రహీతకు సన్మానం




ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న అంబటి శ్రీనివాసరావు తదితరులు

## - ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ను సన్మానించిన శ్రీ వికాస్ కరస్పాండెంట్

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమసేవా అవార్డు అందుకున్న పల్నాడు జిల్లా దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.చంద్రశేఖర్ ను పట్టణంలోని శ్రీ వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అంబటి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా చేతుల మీదుగా అవార్డు అందుకున్న దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ను మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని శ్రీ వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అంబటి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎస్ ఎం డి గౌస్ లు దుశ్శాలువ, కిరీటం, పూలమాలతో ఘనంగా సన్మానించారు.కళాశాల ప్రిన్సిపాల్ గా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులు గా తీర్చిదిద్దిన చంద్రశేఖర్ కు ఉత్తమ సేవ పురస్కారం రావడం అభినందనీయమనీ, చంద్రశేఖర్ లాంటి కష్టపడే తత్వం గల వ్యక్తి కి ఈ అవార్డు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని ఈ సందర్భంగా అంబటి శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అంశాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రెవిన్యూ అంశాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఐ.వి.ఆర్.ఎస్, మ్యుటేషన్, రీ సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ తదితర అంశాలపై మంగళవారం జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ.వి.ఆర్.ఎస్ తదితర పద్ధతులు ద్వారా ప్రజా స్పందనను ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుందని, రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలు పరిష్కారం చేసినపుడు మాత్రమే ప్రజల నమ్మకం పెరుగుతుందన్నారు. మ్యుటేషన్ వంటి అంశాలను త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.

# దేవుని సన్నిధిలో ఆశీర్వాదాలు లభ్యం

- ప్రతి ఇంటికి మహోత్సవాల దీవెనలు
- మహోత్సవం... ఘన విజయోత్సవం
- బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్. జె. శామ్యేల్ కిరణ్





**పెదకాకాని మేజర్ న్యూస్ :** దేవుని సన్నిధి ద్వారా ప్రతి కుటుంబానికి ఆశీర్వాదం లభిస్తుందని, ఆ దీవెనలు మహోత్సవాల రూపంలో ప్రతి ఇంటికి చేరాలని బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్. జె. శామ్యేల్ కిరణ్ అన్నారు.

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో వేయబడిన పందిరిలో ఫాదర్ ఎం దేవదాసు అయ్యకు దేవుడు బయలపరిచిన 88వ బైబిల్ మిషన్ మహోత్సవాలు మంగళవారంతో ముగిసాయి. తల్లిదండ్రుల ఆశీర్వాదమే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. దేవుని వాక్యాన్ని ఆచరించడం ద్వారా కుటుంబాలు ఆధ్యాత్మికంగా, సామాజికంగా బలపడతాయని తెలిపారు. దైవజనులు ఫాదర్ ఎం. దేవదాస్ అయ్య జీవించి ఉన్న కాలంలో ప్రతి ఏడాది జనవరి 13, 14,15 తేదీలలో గుంటూరు బేతేలు గృహ ఆవరణలో సభలు జరిగేవని వివరించారు. ఆ తర్వాత పెదకాకాని, నంబూరు తదితర ప్రదేశాలలో మహాసభలు జరిగేవని తెలిపారు. అయితే పెరుగుతున్న అసంఖ్యాక భక్తుల రద్దీతో దాదాపు 1995 సంవత్సరము నుండి నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో దేవునికి మహిమ కరముగా, ప్రజలందరికీ క్షేమకరముగా మహోత్సవములు నిరంతరా యంగా... విజయవంతముగా కొనసాగుతున్నాయని చెప్పారు.



## వచ్చే మహోత్సవాల తేదీలలో మార్పు...

దేవుని విశ్వాస సమాజం ఆకాంక్ష మేరకు బైబిల్ మిషన్ అధికారుల సమ్మతి తో 2027 బైబిల్ మిషన్ మహోత్సవాలు నిర్వహణ తేదీలలో స్వల్ప మార్పులు ఉన్నట్లు రెవరెండ్.జె. శామ్యేల్ కిరణ్ వెల్లడించారు. ఆది, సోమవారం దృష్టిలో పెట్టుకొని జనవరి 24 నుండి 26వ తేదీ మధ్యాహ్నం వరకు సభ జరుగుతుందని నిర్ణయించారు. విజయోత్సవముతో, ఆశీర్వాదకరంగా సభ జరగాలంటే ఇప్పటినుంచి ప్రతి ఒక్కరూ ప్రార్థన ధూపంతో పాటు, ఆధ్యాత్మికంగా సిద్ధపడాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంగళగిరి శాసనసభ్యులు మంత్రివర్యులు నారా లోకేష్, పొన్నూరు శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర కుమార్, జిల్లా యంత్రాంగానికి, వివిధ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బైబిల్ మిషన్ మహోత్సవాల నివేదికను అందజేశారు. విజయవాడ బైబిల్ మిషన్ సంగీత బృందం ప్రత్యేక గీతాలను ఆలపించారు. బైబిల్ మిషన్ యాజకులు రెవరెండ్. ఇమ్మానియేల్ దేవదాస్, రెవరెండ్ లూథర్ బాబు, జాయింట్ సెక్రెటరీ రెవరెండ్ జే. ఆగమనరావు, రెవరెండ్ ఎం. రవి దైవ సందేశాలు అందించారు. కార్యక్రమంలో బైబిల్ మిషన్ అధికారులు వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి. జాన్ దేవదాసు, సెక్రటరీ రెవరెండ్ కె. ప్రశాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీలు రెవరెండ్ డి. సుధాకర్, రెవరెండ్ జె. ఆగమన రావు, రెవరెండ్ ఎం. రవి మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు, యాజకులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రతో మార్పుకు శ్రీకారం

## తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను కీలక మలుపు తిప్పి, కూటమి పార్టీలను విజయ బాట పట్టించిన చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయ్యాయని తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. జయ సత్య మాట్లాడుతూ, 2023 జనవరి 27న కుప్పం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్లు సాగి, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో మార్పు పట్ల ఆశలు రేకెత్తించిందని అన్నారు. 97 నియోజకవర్గాల్లో పర్యటించిన నారా లోకేష్ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూశారని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, పాలనలో మార్పు అవసరాన్ని బలంగా చాటారని పేర్కొన్నారు. పాదయాత్ర సందర్భంగా రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా వినిపిస్తూ ప్రజాస్వామ్య స్వరానికి బలమిచ్చింది.ప్రజలతో కలిసి నడిచి, ప్రజల తరపున పోరాడిన ఈ ఉద్యమం రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై గణనీయమైన ప్రభావం చూపిందని ఆమె తెలిపారు. యువతను కేంద్రంగా చేసుకుని సాగిన యువగళం పాదయాత్ర కూటమి పార్టీల విజయంలో కీలక పాత్ర పోషించింది అని అన్నారు.రాష్ట్ర ప్రజల తరపున యువగళం పాదయాత్రకు నాయకత్వం వహించిన మంత్రి నారా లోకేష్ కు వివిధ వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తటం ఇందుకు నిదర్శనం అన్నారు. గెలిచిన వెంటనే పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయని అన్నారు. రాజధానిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకోవటం అందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఇలా అన్ని హామీలను నెరవేర్చడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# స్పేస్ టెక్నాలజీ సమ్మిట్ లో ఎస్ ఆర్ ఎం వర్సిటీకి ద్వితీయ బహుమతి




**మంగళగిరి మేజర్ న్యూస్ :** వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు జరిగిన ఏపీ స్పేస్ టెక్నాలజీ సమ్మిట్ – 2026 లో ఏపీ ఎస్ ఆర్ ఎం వర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి లభించింది. విజ్ఞాన్స్ ఫౌండేషన్ ఫర్ స్పేస్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మిట్ కు పలు యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరై వివిధ ప్రాజెక్టులపై పోస్టర్ ప్రజెంటేషన్లు అందించారు. ఎస్.ఆర్.ఎం వర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్ విద్యార్థులు సుమయ, నిత్య లు ప్రజెంట్ చేసిన రాపిడ్ సర్ఫేస్ వాటర్ క్వాలిటీ అసెస్మెంట్ పోస్టర్ కు రెండో బహుమతి లభించింది. ఈనెల 25న విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో హైదరాబాద్ ఏఐఎంఎస్ సి ఎస్ డైరెక్టర్ డాక్టర్ వెంకట రామన్, అనంత్ టెక్నాలజీస్ సి ఎం డి మరియు విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, ఏపీ స్పేస్ టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి శేషగిరిరావు చేతుల మీదుగా ఈ విద్యార్థులు బహుమతిని అందుకున్నారు. నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు, అందజేసినట్లు ఎస్.ఆర్.ఎం వర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్లు డాక్టర్ హరీష్, డాక్టర్ ప్రణవ్ లు తెలిపారు విజేత లైన విద్యార్థినులు సుమయ, నిత్య లను ఎస్ఆర్ఎం ఉపకులపతి ఆచార్య సతీష్ కుమార్ అభినందించారు.


# 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలి

## – ప్రధానోపాధ్యాయురాలు యు.పద్మజ




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** విద్యార్థినులు చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉందని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు పద్మజ అన్నారు. గుంటూరుచౌత్ర సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవంలో మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజంలో పోటీ తత్వంతో చదవాలని, ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, 10వ తరగతి విద్యార్థులు 100 రోజుల ప్రణాళిక ప్రకారము చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని గత సంవత్సరం లాగా మన పాఠశాల విద్యార్థులు త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించాలని అన్నారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు పాఠశాల సెక్రెటరీ శ్రీమతి రమాదేవి మాట్లాడుతూ గతానికి భిన్నంగా 10వ తరగతి ఫలితాలు సాధించాలని ఆ దిశగా అందరము శ్రమిద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. కళాశాల వసతి గృహంలో ఉరేసుకుని కూరకుల బాలకోటి రెడ్డి (18) ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు ప్రస్తుతం అదే కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నట్లు సమాచారం. బాలకోటి రెడ్డి స్వగ్రామం సంతమాగులూరు మండలం, ఎల్చూరు గ్రామంగా గుర్తించారు. ఈ ఘటనపై విద్యార్థి తల్లి హైమావతి స్పందిస్తూ, నాలుగు నెలల క్రితం తన కుమారుడికి హెర్నియా ఆపరేషన్ జరిగిందని, ఆరోగ్య సమస్యల కారణంగానే తన కుమారుడు మృతి చెందినట్లు ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పీపీ చిన కోటేశ్వరరావుకు అభినందనల వెల్లువ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో అదనపు జిల్లా న్యాయస్థానాల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది కుటుంబ న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వెలిదండి చిన కోటేశ్వరరావు ను నియమించింది.ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఫ్యామిలీ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వెలిదండి చిన కోటేశ్వరరావు పదవి భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు,మిత్రులు శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపిన వారిలో సైదా వలి, జిలాని, మరికొందరు న్యాయవాదులు ఉన్నారు.

# బహుమతులు అందుకున్న ఉత్తమ విద్యార్థులు




**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాల లోని విద్యార్థు నులు బహుమతులను అందుకున్నారు. పాఠశాలలో ఇంగ్లీష్ బోధిస్తున్న ఉపాధ్యాయురాలు శివ పార్వతి బహుమతులను అందజేశారు. 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థు నులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున 3000 రూపాయలు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి తెలిపారు. బహుమతులు అందుకున్న ఉత్తమ విద్యార్థు నులు విద్యలో మరింతగా రాణించి పాఠశాల కు కీర్తి ప్రతిష్టలు తేవాలని కోరారు. కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు శివ పార్వతి, ప్రధానోపాధ్యాయులు ఎస్ శోభా దేవి విద్యార్థు నులు పాల్గొన్నారు.

## ప్రమాదాలను నివారించేందుకు హెల్మెట్ ఎంతో మేలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రమాదాలను నివారించేందుకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని ఎస్సై అల్లు రెడ్డి అన్నారు. మంగళవారం కోల్డ్ స్టోరేజ్ వాహనాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని కొన్ని వాహనాలను గుర్తించి అపరాధ రుసుము విధించారు. అతివేగం ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. పిసి యానాది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దే రేషన్ బియ్యం అందించాలి

– తహసిల్దార్ చక్రవర్తి




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రేషన్ డీలర్లు ప్రతినెలా 26వ తేదీ నుంచి వృద్ధులకు, వికలాంగులకు వారి ఇంటి వద్దే ప్రభుత్వం చౌకధరకు అందిస్తున్న నిత్యావసరాలను అందించాలని తహసీల్దార్ చక్రవర్తి ఆదేశించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో రేషన్ డీలర్లు, సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..డోర్ డెలివరీవి మినహా ఇతర కార్డులకు 1వ తారీఖు నుండి ప్రభుత్వం నిర్దేశించిన సమయములలో చౌక ధరల దుకాణముల ద్వారా సరుకులు పంపిణీ చేయవలెనని,ఎవరి షాపు పరిధిలోని కార్డులకు వారే పంపిణీ చేయవలెనని,స్టాక్ సక్రమంగా నిర్వహించాలన్నారు., కార్డు దారులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు.ఏమైనా అవకతవకలు జరిగితే తగు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ ఎన్ రవికుమార్, ఆర్ ఐ బోసుబాబు, ఎం ఎ ల్ఎస్ పాయింట్ ఇంచార్జ్, పట్టణ మండల పరిధిలోని అన్ని గ్రామాల అన్ని డీలర్లు పాల్గొన్నారు.

## షేక్ జానీ సైదా ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట అభివృద్ధి ప్రదాత శాసనస భ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశాల మేరకు ఈనెల 29న జరగనున్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఒక పసుపు పండుగలా నిర్వహిద్దాం అని టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అన్నారు. నరసరావుపేట రావిపాడులోని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గం లోని ప్రతి కార్యకర్త ప్రణాళికాబద్ధంగా జన సమీకరణ చేయాలన్నారు. నరసరావుపేట పట్టణ అధ్యక్షులు 5 క్లస్టర్ల బాధ్యులు, నరసరావుపేట మండల అధ్యక్షులు 3 క్లస్టర్ల బాధ్యులు, రొంపిచర్ల మండల అధ్యక్షులు 2 క్లస్టర్ల బాధ్యులు తీసుకోని సీనియర్ నాయకుల పర్యవేక్షణలో గ్రామాల నుండి పార్టీ శ్రేణులను భారీ ఎత్తున తరలించి, మన జిల్లా అధ్యక్షుల ప్రమాణ స్వీకారాన్ని చరిత్రలో నిలిచిపోయేలా జరపాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల సైనికులా ప్రతి కార్యకర్త కదలి రావాలని పల్నాడు గడ్డపై పసుపు జెండా రెపరెపలాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

- ముస్సిపల్ బాలికల హైస్కూల్లో ఘనంగా 66వ వార్షికోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు






**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ బాలికల హైస్కూల్లో 66వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, చదువే జీవితానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం, స్థానం లభిస్తాయని, బాలికలు అన్ని రంగాల్లో ముందుండా లని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పరుస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు, నాటికలు అందరినీ అలరించాయి. 6వ తరగతి విద్యార్థిని నౌషిన్ భరతనాట్యం ఆకట్టుకుంది. మన తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలను చిన్నారులకు అలవాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ఎంఈఓ నాగేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు మౌలాని, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు తక్షణమే సాగర్ జలాలు విడుదల చేయాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సిన్హా ను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు
- కోటప్పకొండ లో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణి చేయాలి



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గంలోని మొక్కజొన్న రైతులకు తక్షణమే సాగర్ జలాలను విడుదల చేయాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సిన్హా ను మంగళవారం ఉదయం కోరారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లోని రైతులు అధికంగా మొక్కజొన్న పంటను సాగు చేశారని, ఇప్పటికే ఒక్కో ఎకరాకు సుమారు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టి ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం సరైన నీటి సరఫరా లేకపోతే పంట పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని మరో 15 రోజుల పాటు నిర్విరామంగా సాగర్ జలాలు విడుదల చేసేలా సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. నీటి కొరత వల్ల పంటలు ఎండిపోతే రైతులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురవుతారని, ప్రభుత్వ పరంగా వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రాధాన్యతగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కోరారు.

## రైతే దేశానికి వెన్నుముక

కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లా బీజేపీ కార్యాలయం వాజపేయి భవన్ లో గుంటూరు జిల్లా కిసాన్ మోర్చా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తుళ్ళిమిల్లి శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిధిగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక అని – రైతున్న సంక్షేమంగా ఉంటేనే – దేశ సంక్షేమం అని రైతులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది అని, రైతన్న కి సమస్యలు ఉంటే కిసాన్ మోర్చా నాయకులు సత్వరం స్పందించి పరిష్కారం చూపే విధంగా పని చేయాలని, గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, బలోపేతం చేయడానికి గ్రామ స్థాయిలో గ్రామ కమిటీలు వేయాలని తెలియజేశారు. పార్టీని బలోపేతం చేయాలంటే గ్రామ కమిటీలు ద్వారానే బిజెపి పార్టీ బలోపేతం అవుతుందని తద్వారా పార్టీ అధికారంలో రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా నాయకులు, కార్యకర్తలు చురుకుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు, రాష్ట్ర బీజేపీ అధికార ముఖ్య ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట ప్రధాన కార్యదర్శి వై.వి.సుబ్బారావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డ నాగరాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చరక కుమార్ గౌడ్, స్పైసెస్ బోర్డు మెంబర్ కొత్తూరి సుబ్బారావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వి.గంగాధర్, పార్లమెంట్ సంయోజక్ భీమినేని చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ, భజరంగ్ రామకృష్ణ, కే.నారాయణ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవ నాయుడు, విమలాదేవి, మేరీ సరోజిని, శివయ్య, కార్యాలయ కార్యదర్శి కుందూరు నాగేశ్వరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాధా మాధవి, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రామారావు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సాంబశివరావు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో బాలుర పాఠశాలలో




విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న డాక్టర్ ప్రత్యూష రావు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా పట్టుదలతో పాఠ్యాంశాలను క్షుణ్ణంగా చదువుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని సుబ్బారావు అన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్యాబుద్ధులు నేర్పించే గురువులను గౌరవించి ఆదర్శంగా తీసుకుని, తల్లిదండ్రులకు గురువులకు గుర్తింపు ను తీసుకురావాలన్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం జయరత్న రాణి అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు ఎం శ్రీధర్, వి భాంధవి, డి కృష్ణకుమారి, ఏ రాంబాబు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కె రవీంద్ర, టి శ్రీధర్ బాబు, కే నాగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ ఆటోమొబైల్ డే పోస్టర్ ఆవిష్కరణ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ ఆటోమొబైల్ డే పోస్టర్ ని ఆవిష్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వర రావు తెలియచేశారు. ఈ కార్యక్రమములో భాగంగా వరల్డ్ ఆటోమొబైల్ డే వేడుకల పోస్టర్'ను ఈశ్వర్ కళాశాల కరస్పాండెంట్ షేక్.కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డా.షేక్.మస్తాన్ షరీఫ్, ఎగ్జికూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా, ప్రిన్సిపాల్ డా.జి. నాగ మల్లేశ్వర రావు, ఆటో మొబైల్ ఇంజనీరింగ్ విభాగాదిపతి ఆర్. రాంబాబు మంగళవారం ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వర రావు మాట్లాడుతూ ఈ సందర్భాన్ని పురస్కరించు కుని ఈశ్వర్ కళాశాలలోని 2వ, 3వ, చివరి సంవత్సరం విద్యార్థుల కోసం షార్ట్ ఫిలిం, పోస్టర్ ప్రెజెంటేషన్, రోల్ ప్లే కేటగిరీలలో పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు 20,000/-(ఇరవై వేల రూపాయల) నగదు బహుమతులు పొందడానికి అవకాశం ఉన్నదని కళాశాల కరస్పాండెంట్ షేక్.కరీం మోహిద్దీన్ తెలియచేశారు. ఈ ప్రోగ్రాం కన్వీనర్, ఆటో మొబైల్ ఇంజనీరింగ్ విభాగాదిపతి ఆర్. రాంబాబు మాట్లాడుతూ ప్రతి జనవరి 29వ తేదీన వరల్డ్ ఆటోమొబైల్ డే ని నిర్వహిస్తు న్నామని, ఈ సంవత్సరం కూడా మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించి జనవరి 29వ రోజు నరసరావుపేట పట్టణంలో రోడ్ సేఫ్టీ అవగాహన ర్యాలీని ఏర్పాటు చేస్తు న్నామని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు, ఆటో మొబైల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్ర రాష్ట్ర భవితకు దిక్సూచి

## యువగళం మూడేళ్లు పూర్తయిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** యువ నాయకులు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ దిశదశను మార్చిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నారా లోకేష్ పాదయాత్ర మూడేళ్లు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మూడేళ్ల ప్రస్థానంలో మంత్రి లోకేష్ కేవలం ఒక పార్టీ నాయకుడిగానే కాకుండా, ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో అర్థం చేసుకున్న ప్రజా నాయకుడిగా ఎదిగారని తెలిపారు. పాదయాత్రలో ఆయన విన్న కష్టాలు, చూసిన కన్నీళ్లు నేడు మంత్రిగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాల్లో ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు. యువగళం ఒక పాదయాత్ర మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచి అని పేర్కొన్నరు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోన్న నిబద్ధత గల నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి కోసం సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి మత్రి నారా లోకేశ్ అహర్నిశలు



కృషి చేస్తున్నారని చెప్పారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పాటుపడుతున్నారని పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 2024 ఎన్నికల్లో కూటమి విజయానికి బలమైన పునాది వేసిందన్నారు. యువతలో చైతన్యం తీసుకురావడంలోనూ, క్షేత్రస్థాయిలో కేడర్‌ను ఉత్తేజపరచడంలోనూ ఈ యాత్ర కీలక పాత్ర పోషించిందని చెప్పారు.కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లవుల అశోక్, వెల్చురి కిరణ్, జాగార్లమూడి శ్రీనివాస్, పఠన్ జమీర్, సాయి, జానీ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకురాలి పేరుతో ఆర్థిక మోసాలు

## మోదుగు సుమలత పై మూడు చీటింగ్ కేసులు నమోదు

**మంగళగిరి మేజర్ న్యూస్ :** జనసేన నాయకురాలనని బెదిరించడం, పోలీస్ అధికారులు పేర్లు చెప్పి నమ్మించి, మాయమాటలతో ఆర్థిక మోసాలకు పాల్పడుతున్న ఓ మహిళపై మంగళగిరి పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్లో మూడు చీటింగ్ కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ కు చెందిన మోదుగు సుమలత తను జనసేన నాయకురాలనని, నాకు పోలీసు అధికారులు తెలుసని మాయ మాటలు చెప్పి ఆర్థిక మోసాలకు పాల్పడింది. గుంటూరుకు చెందిన స్వర్ణలత అనే మహిళ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఉద్యోగం ఇప్పిస్తానని సుమలత ఆర్థికంగా మోసగించిందని మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, సుమలత పై చీటింగ్ కేసు నమోదు చేశారు. మంగళగిరి మండలం బేతపూడి బాపూజీ నగర్ కు చెందిన బేతపూడి సాంబయ్య వద్ద సుమలత లక్ష 13 వేల రూపాయలు తీసుకొని మోసగించినట్లు బాధితుని ఫిర్యాదు మేరకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో సుమలత పై కేసు నమోదయింది. పాత మంగళగిరి కి చెందిన వై నాగరాజు పై సకాలంలో తీసుకున్న బంగారం తిరిగి ఇవ్వలేదని ఓ స్వర్ణకార వ్యాపారి గతేడాది ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో తెలిసిన వ్యక్తి ద్వారా సమాచారం తెలుసుకొని పోలీసు అధికారులు డిజిపి, సీఐలు తనకు తెలుసని నేను జనసేన నాయకురాలనని నాగరాజుకు మాయ మాటలు చెప్పింది. నాగరాజు వద్ద నుండి పోలీసు అధికారులకు ఇవ్వాలని ఒక లక్ష 83 వేల రూపాయలు తీసుకొని మాయమాటలతో సుమలత మోసగిచ్చింది. మంగళగిరి స్వర్ణకార సంఘ ప్రతినిధుల ద్వారా తన సమస్య పరిష్కరించుకున్న నాగరాజు సుమలత మాయ మాటలు చెప్పి మోసగించినట్లుగా గుర్తించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు మంగళగిరి పట్టణ పోలీసులు ఈ నెల 21 తేదీన సుమలతపై చీటింగ్ కేసు నమోదు చేశారు. జనసేన నాయకురాలు పేరుతో ఆర్థిక మోసాలకు పాల్పడుతున్న సుమలతపై సమగ్ర విచారణ జరిపితే మరికొంతమంది బాధితులు వెలుగులోకి వస్తారని బాధితుల నుండి వినిపిస్తుంది.

# పోలియో రహిత భవిష్యత్తును నిర్మిద్దాం

**మంగళగిరి మేజర్ న్యూస్ :** దేశ భవిష్యత్తు బాలల ఆరోగ్యంపై ఆధారపడి ఉందని, పిల్లలను ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధుల్లో పోలియో ఒకటని, ఈ వైరస్ కారణంగా పిల్లల్లో శాశ్వత వైకల్యం కలగే ప్రమాదం ఉందని, సమాజం కృషితోనే పోలియో రహిత భవిష్యత్తును నిర్మించగలమని కెఎల్ యూనివర్శిటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ సూచించారు. సరైన సమయంలో పోలియో డ్రాప్స్ మరియు టీకాలు అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరి మండలంలోని నూతక్కి గ్రామంలో ఎన్ఎస్ఎస్ఎస్, సీఎస్ఐటీ విభాగం ఆధ్వర్యంలో వాలంటీర్లు గ్రూపులుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా ప్రభుత్వం చేపడుతున్న జాతీయ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తనున్న కార్యక్రమాల్లో పోలియో డ్రాప్స్, టీకా వేయించాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్. ప్రవీణ అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లలకు



పుట్టిన వెంటనే, 6 వారాలు, 10 వారాలు, 14 వారాలు, 16-24 నెలల మధ్య డ్రాప్స్, టీకాలు ఇప్పించాలని టీకాల ప్రాధాన్యతను గుర్తించాలని, పోలియో టీకాలు సురక్షితమైనవని, ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వైద్యులు స్పష్టం చేస్తున్నరని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేగర్ పి.శ్రీకాంత్ రెడ్డి వివరించారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన పి.సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రొవీసీలు డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖర్ రావు, డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

## మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ చొరవత మంజురైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను టీడీపీ నాయకులు మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఇస్లాం పేట కు చెందిన కేసనం పార్వతి కి రూ. 70 వేలు, తిరువీధుల ఝాన్సీ లక్ష్మి కి రూ. 20,946, షరాఫ్ బజార్ కి చెందిన చిల్లపల్లి శ్రీనివాసరావు కి రూ. 20 వేలు, వీవర్స్ కాలనీ కి చెందిన పొట్లా బత్తిన శ్రీనివాస్ కు రూ. 54,799 వేల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, గోవాడ దుర్గారావు, షేక్ అమీర్, కొల్లి వేణు,జొన్నాదుల మల్లేశ్వరరావు, షేక్ జిలాని,తిరుమలశెట్టి హనుమంతరావు,గోలి బాబురావు, కొడాలి కామేశ్వరరావు, షేక్ అన్వర్, మునగపాటి సీతయ్య,చుక్క నాగయ్య, మన్నెపల్లి రాజేష్, కొల్లి శివాజీ, దామర్ల హరి, దామర్ల మోహన్, దామర్ల చక్రవర్తి, సోమల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం పనులను వేగవంతం చేయాలని

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆదేశం



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాటర్ స్కీన్ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని నీటి సరఫరా మెరుగుదలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ పథకం కింద 29 కోట్ల రూపాయలతో ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ప్రాజెక్టు విస్తరణలో భాగంగా 186 కోట్ల రూపాయల ఖ×ఐఖీ నిధులకు సంబంధించి మరో పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన టెండర్ల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జీవీ అధికారులకు సూచించారు. అన్ని అనుమతులు త్వరితగతిన పూర్తి చేసి, గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. వినుకొండ ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిల్కారి సేవలు పైన అవగాహనా సదస్సు

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ని సందర్శించిన డీసీఎం సురేష్, కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట భరంపేట లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని డీసీఎం సురేష్ మరియు కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు సందర్శించారు. డా. భవిత తో కలిసి గర్భిణీలు మరియు బాలింతలు ని కలిసి వారికీ అందుతున్న సేవలు మరియు కిల్కారి సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. కిల్కారి కాల్స్ యొక్క ఉపయోగాలు వివరించారు. కిల్కారి కాల్ నెంబర్ 911600403660 ని గర్భిణీలు మరియు బాలింతలు మొబైల్ ఫోన్ లో సేవ్ చేసుకోవాలి అన్ని సూచించారు. మరల వినాలి అనుకుంటే 14423 లేక 18005321255 టోల్ ఫ్రీ నంబర్స్ కీ చేసి వినవచ్చు. కిల్కారి కాల్ నెలకు ఒకసారి వాయిస్ ద్వారా తల్లి బిడ్డల సంరక్షణ గురించి చెపుతారు. ఈ కిల్కారి కాల్ లో గర్భిణీ తీసుకోవలిసిన జాగ్రత్తలు, పౌష్టికాహా రం గురించి, హై రిస్క్ గురించి, బర్త్ ప్లాన్, టీకాలు గురించి, ఫ్యామిలీ ప్లానింగ్ గురించి, రక్తహీనత గురించి చెపుతారు. కిల్కారి కాల్ గర్భిణీ అయినా 4 నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వస్తాయి. ఈ కిల్కారి కాల్ సేవలను ప్రతి గర్భిణీ మరియు బాలింత ఉపయోగించుకోవాలిని చెప్పారు.ఈ కార్యక్రమం లో పీహెచ్ స్టాఫ్ మరియు ఆశలు పాల్గొన్నారు.

# ఐక్యత, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అఖిల భారత యాదవ సంఘం

## నూతన అధ్యక్షులు బొంబోతుల శ్రీనివాసరావు వెల్లడి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా యాదవ్ మహాసభ అధ్యక్షులుగా బొంబోతుల శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని ప్రసన్నాంజనేయ స్వామి కళ్యాణమండపం నందు యాదవ్ మహాసభ పెద్దలు శ్రీనివాసరావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన అధ్యక్షులు అలా అనంతరామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొంబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఐక్యత, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అఖిల భారత యాదవ సంఘం పనిచేస్తుందన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీ రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వివిధ బీసీ సంఘాల పై రాజకీయ దురుద్దేశంతో దాడులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన వాటిని ఖండించారు. ఆ దాడులను అడ్డుకోవడానికి రాష్ట్ర కమిటీ నాయకత్వాన్ని కలుపుకొని తాము రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. అదేవిధంగా బీసీ లోని అన్ని వర్గాలను, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలను, మైనారిటీ వర్గాలను రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జేఏసిని ఏర్పాటు చేసుకొని ఉద్యమిస్తామని అన్నారు. కులగనన్న బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు సాధన కోసం పోరాటం చేస్తామని, యాదవుల అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొంబోతుల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అలా అనంతరామయ్య మాట్లాడుతూ... రాబోయే రెండు మూడు నెలల్లో పల్నాడు జిల్లా లో మండల కమిటీలు, గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. వచ్చే ఏప్రిల్ మే నెలలో ఒక బహిరంగ సభ ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో పది పదిహేను రోజుల్లో ఆల్ ఇండియా యాదవ్ మహాసభ అధ్యక్షులు చింత నాగన్న నూ గురజాల నియోజకవర్గానికి తీసుకొని రానున్నట్లు ఆయన తెలిపారు. యాదవ్ సంఘాలు అన్నిటిని సంఘటితం చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల అజయ్ కుమార్ యాదవ్, ఆవుల జనార్దన్ యాదవ్, జక్కుల కృష్ణ యాదవ్, సంపతి వెంకటరావు యాదవ్, బొమ్మనబోయిన నాగరాజు యాదవ్, నల్లమేకల శ్రీనివాస్ యాదవ్, కొర్రకూటి శ్రీనివాసరావు యాదవ్, పొల్లా శ్రీరామ్ యాదవ్, కొక్కెర కొండలు యాదవ్, బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో మొర్జంపాడు తిరుణాలకు ప్రత్యేకత

– తెలుగు రాష్ట్రాల వేలాది భక్తులు పూజలు

– మొర్జంపాడు లో పొఱు సేవ



**మాచవరం మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 71 కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం పొఱు సేవలో వేలాది మంది ప్రజలు పూర్వం 400 సంవత్సరాల క్రితం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో తెలుగు రాష్ట్రాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తులు తమ మొక్కుబడు లు మేలు జరుగుతున్న నమ్మకం భక్తులకి ఎక్కువగా ఉంది. ఈ తిరుణాల సందర్భంగా జాతి స్థాయి ఎడ్లబల ప్రదర్శన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నేడు జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 71 కళ్యాణ మహోత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తులు 40 రోజులు దీక్ష పట్టి తమ మొక్కుబడులు తీర్చుకుంటారు. మహిళలు, యువకులు భజన చేస్తూ ఎంతో వైభవంగా పొలు సేవ నిర్వహించారు.

# మొర్జంపాడు తిరునాళ్ళను ప్రశాంతంగా నిర్వించుకోవాలి : సీ.ఐ భాస్కరరావు

**మొర్జంపాడు మేజర్ న్యూస్ :** మొర్జంపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తిరునాళ్ల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, ప్రశాంతంగా జరుపుకునే విధంగా కమిటీ వారికి, గ్రామ పెద్దలకు దాచపల్లి సీఐ భాస్కరరావు సూచనలు చేశారు. ఆయన వెంట మాచవరం ఎస్.ఐ పవన్ కుమార్ ఉన్నారు.



# ఘంటసాల జీవిత చరిత్ర సినిమా యువతకు ఆదర్శం

– ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని చిత్రాలయ థియేటర్లో ప్రదర్శించబడుతున్న ప్రముఖ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవిత చరిత్ర ఆధారిత సినిమాను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల జీవిత చరిత్ర పేదల పట్ల సేవాభావం, కష్టపడి ఎదిగిన తత్వం, కళపై అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ సినిమా ద్వారా సమాజానికి సేవ చేయాలన్న గొప్ప సందేశం అందరికీ చేరుతుం దని తెలిపారు. ప్రత్యేకంగా నేటి తరం యువత ఈ సినిమాను తప్పక చూడాలని, ఘంటసాల జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని తమ జీవితాల్లో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. కళ, సంస్కృతి పరిరక్షణలో ఇలాంటి సినిమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్న ఆయన, ఘంటసాల సేవలను స్మరించుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు, ఈ సినిమా నిర్మాణ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ శివయ్య స్తూపం సెంటర్లో సోమవారం రోడ్డు భద్రతపై వినూత్న అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు స్కేటింగ్ చేస్తూ 'హెల్మెట్ ధరించండి – ప్రాణాలు కాపాడుకోండి' అనే ప్లకార్డులతో ప్రజలను చైతన్యపరిచారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది వాహనదారుడితో పాటు వారి కుటుంబాన్ని కాపాడుతుందని పట్టణ సీఐ ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఘనంగా ఎలక్ట్రీషియన్ దినోత్సవం

**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరంలోని ఇందిరానగర్ సెంటర్లో మంగళగిరి–తాడేపల్లి – దుగ్గిరాల ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ ఎలక్ట్రీషియన్ దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జీ ప్రభాకరరావు హాజరయ్యారు. యూనియన్ కార్యాలయం ఆవరణలోని యూనియన్ జెండాను ప్రభాకరరావు ఆవిష్కరించారు. అనంతరం చీకటిని పారదోలి ప్రపంచ మానవాళికి వెలుగులు ప్రసాదించిన థామస్ ఆల్వా ఎడిసన్ చిత్రపటానికి ఆఫీసర్ ప్రభాకరరావు, యూనియన్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభకు యూనియన్ అధ్యక్షులు అన్నం నాగబాబు అధ్యక్షత వహించారు. సభను ఉద్దేశించి లేబర్ ఆఫీసర్ ప్రభాకరరావు మాట్లాడారు. లేబర్ డిపార్ట్మెంట్ కు యూనియన్లకు మంచి సంబంధాలు ఉంటాయన్నారు. యూనియన్ వలన సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవచ్చన్నారు. భవన నిర్మాణంలో పనిచేసే ప్రతి ఒక్కరు భవన నిర్మాణ కార్మికుడే అన్నారు. కార్మికుడు లేబర్ ఆఫీసులో నమోదు చేయించుకోవడం వల్ల ప్రభుత్వం అందించే పథకాలను పొందటానికి అవకాశం ఉంటుందన్నారు. కార్మికులకు ప్రమాదం జరిగి మరణిస్తే ఐదు లక్షల ఇరవై వేల రూపాయలు, సహజ మరణం కు లక్ష ఇరవై వేల రూపాయలు, ప్రసూతి మహిళలకు రెండు కాన్పులకు 40 వేల రూపాయలు, వివాహ, దివ్యాంగులకు వంటి పథకాలు ఉన్నాయన్నారు. యూనియన్ ఒక కుటుంబ సభ్యులుగా ఉండి, యూనియన్ పటిష్టంగా ఉండేవిధంగా చూసుకొని, సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నెమలిపురి అంకరాజు, కాగిత శ్రీనివాసరావు, శృంగారపాటి శ్రీహరి, దామర్ల శ్రీనివాసరావు, తన్నీరు భాస్కరరావు, మక్బూల్ బాషా, పీర్ భాషా, మొండి వీరబాబు, పణిదపు రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, లేబర్ ఆఫీసర్ ప్రభాకరరావును ఘనంగా సత్కరించారు.




# నాయీ బ్రాహ్మణ నంద యువసేన ఆధ్వర్యంలో ఘనంగా కర్పూరీ ఠాకూర్ జయంతి వేడుకలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసి, కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు, 'జన నాయక్' కర్పూరీ ఠాకూర్ అని ప్రముఖ పారిశ్రామికవేత్త రమేష్ బాబు, విష్ణుకుమార్ సెన్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ పేర్కొన్నారు. కర్పూరీ ఠాకూర్ జయంతి సందర్భంగా స్థానిక అమరావతి రోడ్డులో నాయి బ్రాహ్మణ నంద యువసేన ఆధ్వర్యంలో 102 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రమేష్ బాబు, బెంగళూరుకు చెందిన ప్రముఖ విద్యావేత్త విష్ణుకుమార్ సెన్, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గాలలో ఒకటైన కులానికి చెందినవారు అయినప్పటికీ ఎన్నో ఆటంకాలను అధిగమించి, అకుంఠిత దీక్షతో శ్రమించి, సమాజాభివృద్ధికి పాటుపడ్డారు అని అన్నారు. కర్పూరీ ఠాకూర్ జీవితం సరళత, సామాజిక న్యాయం అనే జంట స్తంభాల చుట్టూ తిరిగింది అని తన చివరి శ్వాస వరకు, ఆయన సాధారణ జీవనశైలి, వినయపూర్వకమైన స్వభావం సామాన్య ప్రజల హృదయాల్లో లోతుగా ప్రతిధ్వనించాయి అని తెలిపారు. కర్పూరీ ఠాకూర్ సామాజిక న్యాయం కోసం పరితపించారు ఆయన రాజకీయ ప్రయాణంలో వనరుల పంపిణీ నిష్పాక్షికంగా జరగాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరూ వారి సామాజిక స్థితిగతులతో సంబంధం లేకుండా అవకాశాలను పొందాలని భారత సమాజాన్ని పీడిస్తున్న వ్యవస్థాగత అసమానతలను నిర్మూలించడానికి పట్టుదలతో కృషి చేశారు అని అటువంటి మహనీయుని ఆశయాలను ఆలోచనా విధానాలను ముందుకు తీసుకు వెళుతూ ఆయన యొక్క జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ నంద యువసేన రాష్ట్ర అధ్యక్షులు బాబ్జినంద మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి "జననాయక్ కర్పూరీ ఠాకూర్ స్మారక పురస్కారం" అందించడం జరుగుతుందని ఈ సంవత్సరం ప్రముఖ పారిశ్రామికవేత్త రమేష్ బాబుకు కర్పూరీ ఠాకూర్ స్మారక అవార్డు అందించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి తోడ్పాటున అందించేలా హెయిర్ సెలూన్ సెంటర్ నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు చట్టసభల్లో స్థానం కల్పిస్తామన్న హామీని ఇచ్చి అనేక పార్టీలు మోసం చేశాయని భవిష్యత్తులో అటువంటి అబద్ధపు హామీలకు స్వస్తి పలికేలా నాయి బ్రాహ్మణులకు చట్టసభల్లో అవకాశం కల్పించిన రాజకీయ పార్టీలకే పూర్తిస్థాయి మద్దతు అందించాలి అనే ఆలోచనతోనే ఐక్యతతో నాయి బ్రాహ్మణులు రాజ్యాధికార సాధనకై కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాడివలస దేవరాజు, రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లా బాధ్యతగా వ్యవహరించాలి : జీడిసిసిబి ఛైర్మన్ మక్కెన




**వినుకొండ మేజర్ న్యూస్ :** నాలుగు పార్టీలు మారింది నీవు కాదా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మసిపూసి మారేడు కాయ చేసినట్లు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికైనా ఆయన పద్దతి మార్చుకొని బాధ్యతగా మెలగాలని జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హితవుపలికారు. వినుకొండ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగు పార్టీలు మారిన బొల్లా బ్రహ్మనాయుడు పార్టీల మార్పు గురించి పదే పదే మాట్లాడటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. ఏడుపదుల వయస్సు దాటిన మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు రెండు సార్లు స్టంట్లు వేయించుకొని ఇలా ఆవేశపడితే ఎలా అంటూ మక్కెన ప్రశ్నించారు. బొల్లా బ్రహ్మనాయుడు ఆరోగ్య రీత్యా ఆవేశాన్ని తగ్గించుకోవాలంటూ ఆయన సలహా ఇచ్చారు. పరిగెట్టు పరిగెట్టు అని మమ్ములని పిలిచి తీరా నీకు ఏమైనా అయితే ఆ నింద మా మీద వేస్తారు అంటూ ఘాటుగా స్పందించారు మక్కెన. తాను భూ ఆక్రమణలు చేశానని బ్రహ్మనాయుడు విమర్శలు గుప్పించటంపై స్పందించిన మక్కెన కోటప్పనగర్, చాత్రగడ్డపాడు, జంగాలపల్లి వద్ద ఎక్కడైనా సెంటు భూమి అయినా ఆక్రమణ జరిగినట్లు చూపాలని సవాల్ విశిరారు. ఆక్రమణలు నిజమైతే బొల్లా నిరూపించాలని సూచించారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో తాము తప్పులు చేసి ఉంటే ప్రజలు ఆదరిస్తారా? అంటూ ప్రశ్నించిన మక్కెన స్వలాభం కోసం బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న విమర్శలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుపై పదే పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్న బ్రహ్మనాయుడు ప్రజలు మూడు పర్యాయాలు ఆంజనేయులును గెలిపించారంటే ఆయన తప్పు చేస్తారా అని ప్రశ్నించారు. మేము స్వతహాగా వ్యాపారాలు చేస్తామని, చేపల చెరువులకు పెట్టుబడులు పెట్టడం, వ్యాపారం చేస్తామని దానిని చూపి ఏదో తప్పు జరిగినట్లు అవాస్తవాలు ప్రచారం చేయటం బొల్లాకు తగదని హితవుపలికారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు అవసరం మేరకు ఎరువులు అందించామని, రైతులకు ఎక్కడా ఇబ్బంది లేదని, బాధ్యతగల ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని మక్కెన స్పష్టం చేశారు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైతిక విలువలతో ముందుకు నడవాలి

**వినుకొండ మేజర్ న్యూస్ :** నీతి, నిజాయితీ, ధర్మాన్ని పాటించే వాళ్లు రియల్ హీరోలు రైజ్ ఇండియా విజన్ 2047లో విద్యార్థుల పాత్ర కీలకం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ప్రతి విద్యార్థి నైతిక విలువలు అలవర్చుకొని దేశభక్తితో ముందుకు నడవాలని ప్రభుత్వ చీఫ్ విప్ సీనియర్ శాసనసభ్యులు జివి ఆంజనేయులు కోరారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన రైజ్ ఇండియా విజన్ 2047 కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దేశభక్తితో విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి వికసిక్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నీతి, నిజాయితీ, దయ, ధర్మం, బాధ్యత, గౌరవం వంటి విలువలను అలవర్చుకొని ముందుకు సాగే వారే జీవితంలో రియల్ హీరోలని వివరించారు. విద్యార్థులను మంచి పౌరులుగా, సమాజానికి సేవ చేసే సంపూర్ణ వ్యక్తిత్వాన్ని అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి నూతన టెక్నాలజీలతో నైపుణ్యాలను సంపాదించి ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా నిలిచేందుకు ప్రతి




ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రతి విద్యార్థి అర్థం చేసుకొని దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. నైతిక విలువలతో విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రతి ఒక్కరూ భావి భారత పౌరులుగా ఎదగాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించాలి

## ఎంపీపీ యలవర్తిపాటి జై బూన్ బి




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులను సక్రమంగా వినియోగించి, అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ యలవర్తిపాటి జై బూన్ బి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి, ప్రసంగించారు. సమావేశాన్ని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను వేగంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను, ప్రభుత్వ నూతన విధానాలు, కార్యక్రమాలను వివరించారు. సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

